ప్రతిభను వెలికి తీసేందుకు పోటీలు

అబిడ్స్, జూలై 3 : క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు పోటీలను నిర్వహించాలని గన్‌ఫౌండ్రి మాజీకార్పొరేటర్ మమత సంతోష్ గుప్తా అన్నారు. ఎల్బీ స్టేడియంలో వినోద్ యాదవ్, నితన్‌నంద్‌కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. మమత సంతోష్‌గుప్తా మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నారని, పలువురు క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని తెలిపారు. క్రీడాకారులకు ప్రభుత్వం అన్నివిధాలా సహాయసహకారాలను అందిస్తుందన్నారు. కార్యక్రమంలో బేగంబజార్ కార్పొరేటర్ జి. శంకర్ యాదవ్, నాయకులు సంతోష్‌గుప్తా, గోవింద్ రాఠీ, దళితరత్న మాణిక్‌రావు, అశోక్ ముదిరాజ్, సుధీర్ పాల్గొన్నారు.

ఎల్బీస్టేడియంలో క్రికెట్‌మ్యాచ్ ప్రారంభోత్సవంలో భాగంగా ఆట ఆడి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న గన్‌ఫౌండ్రి మాజీకార్పొరేటర్ మమత

సన్మానం

రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ గడల శ్రీనివాస్‌రావు జన్మదిన వేడుకను తెలంగాణ వైద్య ఆర్యోగ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు కలీముద్దీన్ అహ్మద్,అసోసియేట్ అధ్యక్షుడు రామాంజనేయులు, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ విజయ్‌కుమార్, ఉపాధ్యక్షుడు ప్రభాకర్, కార్యనిర్వాహక కార్యదర్శులు మహిపాల్, మంజుల, సభ్యులు స్వరూప తదితరులు శ్రీనివాస్‌రావును ఆయన చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలుసుకొని శాలువాతో సన్మానించారు. **- సుల్తాన్‌బజార్, జూలై 3**

మైనార్టీ కమిషన్ జైన్ సమాజ్ సభ్యుడిగా హిమాన్షు ను నియమించడం హర్షణీయం

సబ్బండ వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్న సీఎంగా కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చిరస్థాయిగా నిలిచి పోతారని భారతీయ ప్రాణిమిత్ర రమేశ్ జాగిర్దార్ మెమోరియల్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి రిథేశ్ జాగిర్దార్ పేర్కొన్నారు. మైనార్టీ కమిషన్‌లో జైన్ సమాజ్‌కు చెందిన హిమాన్షు బాపనను సభ్యుడిగా నియమించడంపై సంతోషంవ్యక్తం చేస్తూ సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం జలవిహార్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన హిమాన్షుకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జైన్ మైనార్టీ కౌన్సిల్, ఆల్ ఇండియా జైన్ మైనార్టీ ఫెడరేషన్, తెలంగాణ జైన్ సమాజ్, లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ సభ్యుడు దినేశ్ గోసార్, సురేశ్ రామణి, గేవర్‌చంద్ జైన్, అశోక్ సలోచ, జైన్‌సేవా సంఘ్ చైర్మన్ లశోక్ బర్మేచ, నవరతన్‌మల్ గుండేచ, గౌతమ్ గాంధీ, ప్రవీణ్ పాండ్యా, రాజేశ్ పాల్గొన్నారు. **- సుల్తాన్‌బజార్,జూలై 3**

మణికొండలో పార్కుల అభివృద్ధి అద్భుతం

మణికొండ, జూలై 3 : మణికొండ మున్సిపాలిటీలో పార్కుల అభివృద్ధి అద్భుతంగా ఉందని బాన్సువాడ మున్సిపల్ ప్రజాప్రతినిధులు కొనియాడారు. శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా బాన్సువాడ మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు సోమవారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి చేసిన పార్కులు, డ్రైనేజీ వ్యవస్థలను పరిశీలించారు. మున్సిపాలిటీ పరిధిలోని మణికొండ గార్డెన్స్, ఎల్ఐసీ కాలనీ పార్కు, చాచా నెహ్రూ పార్కు, లాలమ్మగార్డెన్స్, ఫ్రీడం పార్కు, నేతాజీ పార్కులలో జరిగిన అభివృద్ధిని కౌన్సిలర్లు సందర్శించారు. మణికొండ మున్సిపాలిటీలో అంతర్గత రహదారులు, పార్కులు, డ్రైనేజీ వ్యవస్థ ఆదర్శనీయంగా ఉన్నాయని వారు కొనియాడారు. కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ కమిషనర్ ఫల్గుణ్‌కుమార్, డీఈ దివ్యజ్యోతి, ఏఈఈ సాయి మౌనిక, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

సిఖ్‌వాల్ సమాజ్ శోభాయాత్ర

యాత్రలో పాల్గొన్న సిఖ్‌వాల్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు, గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి నందకిశోర్ వ్యాస్ బిలాల్

సాయిబాబా ఆలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బాబు జగ్జీవన్‌రాం ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ కొమ్ముల నరేందర్

అబిడ్స్, జూలై 3 : గురు పౌర్ణమి పర్వ దినాన్ని పురస్కరించుకొని సిఖ్‌వాల్ సమాజ్ అధ్వర్యంలో బేగం బజార్‌లో సోమవారం శోభాయాత్ర నిర్వహించారు. సిఖ్‌వాల్ సమాజ్ గురువు శ్రింగ్ రిషి మహారాజ్ జన్మదినం కావడంతో ప్రతి యేడాది గురు పౌర్ణమి రోజున బేగం బజార్ పరిసర ప్రాంతాల్లో శోభాయాత్ర నిర్వహిస్తారు. ఈ శోభాయత్ర పంచాయతి బాడా నుంచి ప్రారంభమై బేగం బజాన్‌లోని పురవీధుల మీదుగా సిఖ్‌వాల్ భవన్‌కు చేరుకున్నది. యాత్రలో సిఖ్‌వాల్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు, గోషామల్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి నందకిశోర్ వ్యాస్ పాల్గొన్నారు. తమ సమాజానికి చెందిన శృంగి రిషి మహారాజ్ జన్మదినం కూడా గురు పౌర్ణమి రోజే ఉండడంతో సమాజ్‌కు చెందిన వారితో శోభాయాత్రను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గురు పౌర్ణమి రోజు నిర్వహించే ఈ యాత్రతో ప్రజలలో భక్తి భావం పెంపొందినదన్నారు. యాత్రలో సమాజ్‌కు చెందిన ప్రతినిధులు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● గురు పౌర్ణమి సందర్భంగా సాయిబాబా ఆలయంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, బాబు జగ్జీవన్‌రాం ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ కొమ్ముల నరేందర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురు పౌర్ణమి సందర్భంగా గురువులను పూజించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ గురువులను పూజించి గౌరవించాలని సూచించారు.

అబిడ్స్, జూలై 3 : గురుపూర్ణిమ వేడుకలను బేగంబజార్ పరిసర ప్రాంతాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. నిర్వాహకులు ఉరేగింపు చేపట్టగా గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు ఆశిష్‌కుమార్ యాదవ్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన తల్లిదండ్రులు, గురువులను పూజించాలని కోరారు. కార్యక్రమంలో మంగళ్ హాట్ మాజీ కార్పొరేటర్ పరమేశ్వరి సింగ్ పాల్గొన్నారు.

బేగంబజార్‌లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు ఆశిష్ కుమార్ యాదవ్

గురుపూర్ణిమ వేడుకలు

గురుపూర్ణిమ సందర్భంగా సీతారాంబాగ్‌లోని శ్రీదత్తాత్రేయ గుట్టపై ఆలయంలో సోమవారం ఉదయం 5గంటలకు అభిషేకంతో ఉత్సవాలు ప్రారంభించారు. రాత్రి స్వామి వారికి పల్లకీ సేవతో వేడుకలు ముగిశాయి. శ్రీదత్తాత్రేయ స్వామి నవగ్రహ టెంపుల్ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ పి. గోకుల్‌సింగ్, ప్రధాన కార్యదర్శి అనిల్ సింగ్, సంయుక్త కార్యదర్శి జి. శ్రీనివాస్‌యాదవ్, కోశాధికారి పి. అరవింద్ సింగ్ ఆధ్వర్యంలో శ్రీదత్తాత్రేయ ఆలయంలో వేడుకలు జరిగాయి. ఆలయానికి విచ్చేసిన భక్తులకు అసౌకర్యం కలుగకుండా నిర్వాహకులు చొరవ తీసుకున్నారు. తీర్థ ప్రసాదాల పంపిణీని చేపట్టారు.

చదువుకున్న పాఠశాలలో.. నోట్ పుస్తకాల పంపిణీ

కట్టెల మండిలోని ఏవీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేస్తున్న పూర్వ విద్యార్థులు

అబిడ్స్, జూలై 3 : తాము విద్యను అభ్యసించిన పాఠశాల రుణం తీర్చుకునేందుకు గాను ఆ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నోట్ పుస్తకాలు, స్టేషనరీ ఉచితంగా అందజేస్తున్నట్లు కట్టెలమండి ఏవీ ఉన్నత పాఠశాల ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగేశ్వరరావు అన్నారు. 1989,1990,1991 లో ఈ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు నో ట్ పుస్తకాలు, బ్యాగ్‌లు, పెన్నులు, పెన్సిళ్లు, పలకలు అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. తాము 12 ఏండ్లుగా పాఠశాలలోని విద్యార్థులకు నోట్ పుస్తకాలు, స్టేషనరీని అందజేస్తున్నామని తెలిపారు. ఇక్కడ చదువుకున్న తాము అధికశాతం వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థలలో మంచి హోదాల్లో ఉన్నామన్నారు. అసోసియేషన్ సలహాదారు ఆనంద్ మాట్లాడుతూ.. తరచు పాఠశాలకు వచ్చి తమ జ్ఞాపకాలను నెమరు వేసుకుంటున్నామన్నారు. ప్రస్తుతం ప్రధానోపాధ్యాయులు చల్లా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. పూర్వ విద్యార్థులకు 12 ఏండ్లుగా నోట్ పుస్తకాలు, స్టేషనరీ అందజేయడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, ఆర్గనైజర్లు ప్రేమ్‌కుమార్, విశ్వనాథ్, కోశాధికారి శోభ, పూర్వ విద్యార్థులు పద్మ, ధన్‌రాజ్, ఉపాధ్యాయులు హేమ, మంజుల, సునిత, జ్యోతి, ప్రియ, కవిత పాల్గొన్నారు.

యూనివర్సిటీల అభివృద్ధికి చొరవ చూపాలి

సుల్తాన్‌బజార్, జూలై 3 : ప్రభుత్వ యూనివర్సిటీల అభివృద్ధికి చొరవ చూపాలని, వివిధ ప్రభుత్వ యూనివర్సిటీల పరిధిలో ఉన్న అన్ని కళాశాలల్లో పీజీ సీట్లను పూర్తి స్థాయిలో భర్తీ చేయాలని పీడీఎస్‌యూ విద్యార్థి నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. సోమవార ం నిబంధనలు పాటించని, విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రికి వినతిపత్రం అందజేశారు.

ఉచితంగా ఇంగ్లిష్ బోధన

బండ్లగూడ, జూలై 3 : నేటి రోజుల్లో ఇంగ్లిష్‌కు ఎంతో ప్రాధాన్యత ఉందని, ప్రతి ఒక్కరూ ఇంగ్లిష్‌ను నేర్చుకోవడం తప్పనిసరి అయిందని ప్రొఫెసర్ సాంబయ్య అన్నారు. హైదర్షాకోట్ గ్రామంలోని భాగ్యనగర్‌కాలనీలో స్థానికంగా ఉన్న యువతకు ఆయన ఉచితంగా ఇంగ్లిష్‌ను నేర్పించేందుకు తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ నేటి రోజుల్లో స్థానిక భాషలతో పాటు ఇంగ్లిష్ చదువుకు ప్రాధాన్యతను సంతరించుకుందన్నారు. ఇంగ్లిష్‌ను నేర్చుకోవడం ద్వారా అనేకమంది యువత విదేశాలకు వెళ్లి ఉద్యోగాలలో స్థిరపడుతున్నారన్నారు. కార్యక్రమంలో టింకు రెడ్డి , మహిపతి రామచంద్రయ్య గుప్తా, విశ్వనాథం, సురేందర్, లక్ష్మారెడ్డి, జగనయ్య, నారాయణ రావు, మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.